MBOI 8,132 ల

శబ్ద వేధి

కవిసమ్రాట్టు

నోరి నరసింహ శాస్త్రి



నోరివారు : రేపల్లె

(గుంటూరు జిల్లా)



M'301 Q 132
H2-72
W5 5·0

శబ్దవేధి

కవి సమ్రాట్

నోరి నరసింహ శాస్త్రి



నోరివారు : రేపల్లె

• గుంటూరు జిల్లా •

2

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి
ప్రథమ ముద్రణము ... 1960

ఇరువది రూపాయలు

• కల్యాణి ప్రెస్ : తెనాలి •

పరిచయము

మధురము మధురాక్షరసమన్విత మగు ఆదికవి రస
త్తునుండి ఈశబ్దవేధి శ్రీనరసింహాశాస్త్రి ఉపజ్ఞాసంభావిత్వమై
ఉత్తమ నాటికగా అవతరించినది. మూలమున దశరథుడు ఈ
శబ్దవేధి విషయమును కౌసల్యతో ప్రస్తావించినాడు. కౌసల్య
వివాహమునకుపూర్వమే జరిగిన మునిశాపవృత్తాంతము రామ
నిర్యాసానంతరము కాని దశరథునకు స్మృతిపథమునకు రాలేదు.

ఈ నాటికయందలి పాత్రములు చాలభాగము కల్పిత
ములే అయ్యును కథాగతికి పరిపోషకము లగుటచే స్వతస్సిద్ధము
లుగా భాసించుచున్నవి. శబ్దవేధి ఆసురమైన అస్త్రవిశేషము.
ని దశరథుడు కోరుట అసమంజసము. దీనిని జాబాలి
సుమంతపాత్రల సంభాషణముల వివరించినారు.

ఇక్ష్వాకు రాజన్య మర్యాద నతిక్రమించి దశరథుడు
శబ్దవేధి సంపాదించితి మన్నవిశేషాభిమానముతో మృగయా
వ్యసనియై మునిశాపమును కొని తెచ్చుకొన్నాడు. రాముని వన
వాసమున కిది ప్రబలకారణము.

ఈ విషయములను జాగ్రతగా పరిశీలించి కవిసమ్రాట్
నరసింహాశాస్త్రిగారు శబ్దముల నెనుకనున్న మహార్థమును
భావించి ఈశబ్దవేధిగా సంతరించినారు. ఈ నాటికయందలి
మునిక పాత్ర అత్యద్భుత మైనది. ఆ యరణ్యమునందలి తిర్య
్గోటికి ఆతడు ప్రతినిధి. ఏ పక్షిని స్మరించిన, ఏ మృగ
రించిన ఆత డాయాపక్షుల కూతలతో మృగముల

అభిప్రాయాలతో సమాధాన మిచ్చును. ఆతడు నివసించు వన ఖేదమోదములను బాగుగా గుర్తించ గలడు. ఈపాత్ర ణము ఎంత చిత్రమో అంత రమణీయము. రామాయణ మ ర్థము సమగ్రముగ నవగత మయిన కాని ఇట్టి పాత్రలను చిత్రించుట కుదురదు.

నిశాదేవి ఉషాదేవి పాత్రలు అజ్ఞాన జ్ఞాన స్వరూప వ్యంజకములు. ఈపాత్రల సృష్టియు అసామాన్యము. కవి యందు ఋషిధర్మముండును. శాస్త్రిగారియందు పరమర్షి ధర్మ సాజాత్య మగుధర్మవాగ్గతి చక్కగా నెలకొనినది. ఆదికవి సంగ్ర హించిన ఈశబ్దవేధి కథను తీర్చి దిద్ది నాటికగా కూర్చుట అనన్య సాధారణ మగు సాహిత్య ప్రక్రియా విశేషము. వీరు ఏవి యము చెప్పినను దానికి పురాణగౌరవమును చాటుతయు స జముగా నొదుగును.

అణ్వస్త్రప్రయోగముచే రాగల మానవజాతి వినాశము మునకు భయభ్రాంత మగుచున్న నేటి లోకమునకు ఈనాటికి సదుపదేశము చేసి కల్యాణమార్గము ప్రదర్శింప గలదు.

రేపల్లె
8-12-60

కోగంటి సీతారామాచార్యులు
సాహితీసమితి సహాయ కార్యదర్శి

శబ్ద వేది

ము: త్రేతాయుగము. ఉదయము రెండవ ముహూర్త
లో ప్రారంభించి ఆ రాత్రి రెండవ ముహూర్తములో పూర్తి
అవుతుంది.]

మొదటి రంగము

[తెరలో కలకలము. పాటలు, వేటకాళ్ల కేకలు. కుక్కల
అరపులు. గుర్రముల సకిలింతలు. రథస్వనము.]

[తెరలో వైతాళికగీతము]

వచ్చె నిదె ప్రాణి మదకామ వర్ధనమ్ము
శ్రావణమ్ము వర్షావేళ, జలధరములు
స్నిగ్ధగంభీరఘోషల చెలగె, సవిత
భీమము పరేతదిశ సమావిష్టు డయ్యె.

[తెరలో వేటకాడు]

గజఘట లెల్లెడ కలగిపాయు నీ
గర్జన మేదే గజమదభైరవి!

[తెరలో కుక్క]

భౌ! భౌ! భౌ! భౌ!

[తెరలో వేటకాడు]

వరాహతండము వడవడ వడకే

భాంకారం బెద వరాహభైరవి!

[తెరలో కుక్క]

భా! భా! భా! భా!

[తెరలో వేటకాడు]

సింహాఖడ్గములు చెవరి బెదరు నీ
ఝ్వేడము చూపవె శరభభైరవీ!

[తెరలో కుక్క]

భా! భా! భా! భా!

[తెరలో వైతాళిక గీతము]

గంతులిడు, క్రేళ్లుసుళు, నృత్యగతుల నాడు,
ప్రమదమున భేక సారంగ బర్హ్మాగణము
వృష్టివాతావధూతాగ్ర వృక్షచయము
నార్ద్రపక్షమ్ము లై పక్షు లాశ్రయించు.

(ప్రవేశము రథముతో సవ్యపార్శ్వమునుండి సుమంతుడు; వెంటనే అపసవ్యముగా జాబాలి)

జా బా లి

ఈ ఆయుధపేటిక పూజ్యాతిపూజ్య స్థానములో రథముపైన భద్రపరచమని యువరాజు పంపినాడు.

సు మం తు డు

ఆయుష్మంతు డోడీ!

జా బా లి

ండ్రుల దీవనలు పొంది వారివద్ద సెలవుతీసుకోడానికి వెళ్లి
డు. ఈ పేటిక త్వరగా పదిలముచేయి !

సు మం తు డు

ఏ మంత తొందర ?

జా బా లి

నేను దీని భారము భరించలేకుండా ఉన్నాను.

సు మం తు డు

(చిరునవ్వుతో) ఇంతబలశాలికి ఆచిన్న పేటిక బరువవుతున్నదా?

జా బా లి

దాని మహత్త్వ మట్టిది !

సు మం తు డు

దివ్యాయుధము లంత పదిలంగా, కంటికి కనబడకుండా
దాస్తారా ? ... అందులో ఆ రొద వేమిటి ?

జా బా లి

ఇదా ! ... శబ్దవేధి !

సు మం తు డు

వ్వేరతో) ఆఁ ! ... ఆఁ !

జా బా లి

(చిరునవ్వుతో) వీరుని కంత సంభ్రమ మెందుకు ?

సుమంతుడు

శబ్దవేధి అంటే నాకేమో బాగా తెలియలేదు. ఆ రహస్య పేటికా, అందులోని శివారవమూ, దాని పేరూ నాకు బాగా లేవు.

జాబాలి

దాని మహాత్వముకు అందువల్ల ఏమీ లోటు లేదులే! త్వరగా దీనిని రథముమీద ఉంచు!

సుమంతుడు

దాని స్వరూపము తెలియనిది అది ఆయుష్మంతుని రథముమీద పెట్టను. దానిని కుశకోశములో ఎందుకని పెట్టలేదు?

జాబాలి

నీ కన్నీ జవాబులు చెప్పేదాకా దీనిని భరించలేకుండాఉన్నాను. నేనే తగినచోట రథముమీద భద్రపరుస్తాను. (రెండడుగులు రథముపైపు వేస్తాడు.)

సుమంతుడు

(కఠినంగా) ఆగు! వల్లకాదు. నీవే భరించలేనిది నేను నడిపే రథము అసలు భరించదు.

జాబాలి . . .

నీమాట లీరోజు చిత్రంగా ఉన్నవి. వేట ముందుగానే కెక్కలేదుగదా!

తుడు జవాబుచెప్పకుండా తీక్షణంగా జాబాలివంక
్తాడు. జాబాలి జంకుతాడు.)

జా బా లి

క్షమించు ! నా మోటుపరిహాసము క్షమించు. ఐతే, యువ
రాజు పంపిన ఈ పేటిక ఏమి చేసేది ?

సు మం తు డు

దాని స్వరూపము చెప్పితే ఆలోచిస్తాను.

జా బా లి

అంటే ?

సు మం తు డు

తా, విను! అది ఆయుష్మంతునికి ఎట్లా లభించిందో
ముందు చెప్పు ?

జా బా లి

ఒకానొక మహాయోగి ప్రసాదించినాడు.

సు మం తు డు

ఆ మహాయోగి పేరేమిటి ? ఆయన గురు వెవరు ? ఆయన
శిష్యు లెవరు ?

జా బా లి

ఆయోగులకు పేరేమిటి ? అతడు స్వయంవ్యక్తుడు !

సు మం తు డు

అయితే ఆయోగి అనామకు డన్నమాట. సంప్రదాయహీనుడు.

మంచిది. ఇక అతని కులగోత్రా లేమిటి ?

జా బా లి

యోగీశ్వరులకు కులగోత్రవిచారణ ఏమిటి సుమంతూ !

సు మం తు డు

జాబాలీ, జాబాలీ ! నాస్తికులు మాట్లాడవలసిన పలుకు లవి. ఒకటి ! సరేగాని నీవుచెప్పే ఆ మహాయోగిరూప మెట్లాంటిది?

జా బా లి

కాలసర్పమువంటిది ! సాక్షాత్తు ప్రమథావతారము !

సు మం తు డు

ఇక అతని మహత్త్వమెట్టిది?

జా బా లి

ప్రళయభయంకరమైనది!...అబ్బా, ఇది భరించలేకున్నాను.

సు మం తు డు

ఆయుష్మంతునికి ఈ 'మహాయోగి' ఎక్కడ తటస్థపడ్డాడు ?

జా బా లి

యువరాజు అశ్వపరిశ్రమ చేస్తూ ఈమధ్య సింధుభూములకు వెళ్ళలేదూ ! ఒకనాడు పరివారమంతా తప్పిపోయి నాతో కల్సి యువరాజు వెళుతున్నాడు. మే మొక అంతులేని ఇసుకఎడా రిలో పడిపోతున్నాము. ఎక్కడా దారి కనపడదు. చెట్టు కన

నీకు లేదు. మాకు అపరిమితమైన ఆయాసమూ, మూ కలిగినవి.

సుమంతుడు

అప్పు డా 'మహాయోగి' అకస్మాత్తుగా దర్శనమిచ్చి ఇది ఇచ్చి నాడు, అంతేనా?

జాబాలి

తొందరపడకు! అది నిర్జనప్రదేశము. అక్కడ ఇసుక సుడి గాలికి స్తంభములు స్తంభములుగా లేస్తూ ఉంటుంది.

సుమంతుడు

ఇసుక స్తంభములోనుంచి ఆ 'మహాయోగి' మీకు దర్శన మిచ్చినాడు.

జాబాలి

అవును.

సుమంతుడు

మంచిదే! రెండు! సంప్రదాయ కులగోత్రాలు లేని అనామక భయంకరయోగి,...మరుభూమిలో సమాగమము!...ఆపైన?

జాబాలి

కాశయముకు దారిచూపమని నే నాయోగిని వేడినాను.

సుమంతుడు

ఆపైన! ఆపైన?

జాబాలి

ఆ మహాయోగి ఫక్కు–మని విక్రతంగా నవ్వి 'ఈ మక్కశము'లో జలమేమి'టన్నాడు. 'అయితే మేము జీవించే ఉపాయమేమి' టన్నాను....అబ్బా, ఎంత బరువు!

సుమంతుడు

మంచిది. అంత బరువుగా ఉంటే కింద పెట్టు!

జాబాలి

అమ్మా, నేలమీదనే?...నా మాటలకు ఆ మహాయోగి చెవులొగ్గి వినమన్నాడు.

సుమంతుడు

ఏమిటి?

జాబాలి

విను, మరి! మేము ఆలకించగా, ఎక్కడో జలజలమని ప్రవహించే నీటిధ్వని వినపడ్డది. 'అది ఎక్కడ ఉన్న'దని అడిగినాను. ఆ మహాయోగి భూమిచూపినాడు. 'భూగర్భములోనుంచి ఆది రావడ మెట్లా'గన్నాను. ఆ మహాయోగి మళ్ళీ విక్రతంగా అట్టహాసం చేసినాడు. నాకు ఒళ్ళు జల్లుమన్నది, చెప్పవద్దూ.

సుమంతుడు

బాగున్నది.

జాబాలి

నేను ప్రతిమాలగా, ప్రతిమాలగా ఆ మహాయోగి ఈ పేటిక

) మహాయుధము సంధించి ప్రయోగించి భూగర్భము
ంచినాడు. వెంటనే జలప్రవాహ మొకటి పైకి ఉబికింది.
ము దాహము తాగి సేదదీర్చుకున్నాము.

సుమంతుడు

అంతట నీవు ఆయుష్మంతుని ప్రోద్బలముచేసి అతనిచేత ఆ
ఆయుధము అర్థింపజేసినావు.

జాబాలి

కాదు! యువరాజే ఆ మహాయోగికి తన నామము చెప్పి
పాదాభివందనము చేసి అది ప్రసాదించమని ప్రార్థించినాడు.
మహాయోగి ప్రసన్నుడై అంగీకరించినాడు, గాని ఒక నిష్ట
నియమము పెట్టినాడు.

సుమంతుడు

ఏమిటది? దాచక చెప్పు!

జాబాలి

ఏమున్నది! ఆ మహాయోగి యువరాజును శిఖాబంధము
తొలిగించి, ఉపవీతము నివీతిగా చేసుకొని అందుకోమన్నాడు.
యువరాజు నావైపు చూచినాడు.

సుమంతుడు

'యువరాజు' వయస్యుడవైన నీవు 'యువరాజును' అందుకు ఒడ
బరిచినావు.

జా బా లి

ఆ స్థితిలో నీవుమాత్ర మేమని సలహా ఇచ్చేవాడివి? వీరుక్షత్రియుడు శత్రుక్షయముచేసే సాధనాలు సంపాదించడమ విధికాదా?

సు మం తు డు

జాబాలీ, నీవింకా గురుశుశ్రూష చేయవలసియున్నది. నేనుంటే ఎప్పటికీ ఆయుష్మంతుని అందుకు ఒప్పుకోమని ఉపదేశించి ఉండను.

జా బా లి

చిత్రముగా ఉన్నదే! యువరాజు ఔర్ధ్వదైహికావడము నీకు సమ్మతము కాదా?

సు మం తు డు

నేను ఆయుష్మంతుని క్షేమము అర్థించేవాడ నని నీకూ తెలుసుగా!

జా బా లి

అందులో నా కేమాత్రమూ సందేహము లేదుగాని నీఉత్తరము లీకోజు చిత్రముగా ఉన్నవి.

సు మం తు డు

ఈఆయుధప్రయోగముకూడా శిఖాయజ్ఞోపవీతహీనముగా నేగా

జా బా లి

అవును...ఏమి బరువు!

సుమంతుడు

నాశిఖాయజ్ఞోపవీతాలు తొలిగిస్తే ఆబరువు పోతుంది. అది స్పష్టముగా అసురాయుధము, జాబాలీ!

జాబాలి

వేటలో మృగములను, యుద్ధములో పరసైన్యములను చీల్చి చెండాడే ఆయుధాలన్నీ నీ వీ రథముపైన అమర్చలేదా? అవి అన్నీమాత్రము, ఐతే, ఆసురసాధనములు కావా?

సుమంతుడు

(తీక్ష్ణముగా) కావు! జాబాలీ, కోపించవద్దు. నీవు యుద్ధ స్వరూపమూ, అస్త్రశస్త్ర స్వరూపమూ పెద్దలవద్ద అభ్యసించవలసి ఉన్నది!

జాబాలి

కావచ్చు! నీ వన్నట్లు ఆ పరమగోప్యములు గురువులు నాకు అనుగ్రహించేదాకా, నాకు మారణాయుధాలలో దైవమనీ, ఆసురమనీ భేదము తెలియదు. అది నా లోపముకాదు; చెప్పని గురువులది.

సుమంతుడు

కపడని వస్తువులనుకూడా ఈ శబ్దవేధి భేదిస్తుంది కాదా?

జాబాలి

అవును, సుమంతూ! అదే దీని మహాప్రభావము! ఇది

ముఖ్యంగా వేటలో ఎంత ఉపయోగకారి! ఎన్ని సార్లు, క్రీ
మృగాలు ఏ చెట్లమాటునో, గుట్టలమాటునో దాగిఉ
వాని అలికిడి వినపడుతున్నా, బాణప్రయోగానికి లక్ష్యముల
కాకుండా తప్పించుకున్నవి! అట్లాంటి సమయాలలో ఇది ఎంత
ఉపయోగమో ఆలోచించు!

సుమంతుడు

దాగిఉన్న శత్రువును చంపడమే అధర్మముగదా, దృష్టిగోచ
రముకాని మృగమును చంపవచ్చునా?

జాబాలి

చంపడమే ప్రయోజనమైన వేటలోనూ, యుద్ధములోనూ ధర్మా
మేమిటో నాకర్థము కాదు, సుమంతూ!

సుమంతుడు

నీకింకా శ్రుతము తక్కువ! సూక్ష్మమైన ధగ్మవిచారణ వదలి
లౌకికయుక్తి ఆలోచిద్దాము! అరణ్యంలో వేటాడుతూ ఆయు
ష్మంతుడు మృగశబ్ద మనుకొని మునీశ్వరుణ్ణి ఈ శబ్దవేధితో
కొట్టినా డనుకుందాము! అప్పుడు ఏమవుతుంది! మనుష్యుల
అలికిడి మృగశబ్ద మని ఎన్ని సార్లు భ్రమించలేదు!

జాబాలి

(నివ్వెరపోయి, క్షణ మూగి) అవును కాని అట్టి ప్రమాదము
కర్తను బాధిస్తుందా?

సు మం తు డు

భ్రమప్రమాదాలకు అవకాశమిచ్చేది ఈ శబ్దవేధి! అటు వంటి సాధనము పూనడమే దోషము! ఇది ముమ్మాటికీ ఆసుర సాధనము. ఇది పవిత్రగాత్రులైన రాఘవులు ధరించదగిన ఆయుధము కాదు, జాబాలీ!

జా బా లి

సుమంతూ, నీ కేవలధర్మబుద్ధి నాకు నచ్చదు. మనశత్రువుల చేతులకే ఇటువంటి ఆయుధము చిక్కితే మనమేమి కావలెనో!

సు మం తు డు

నిశ్చయముగా ధర్మము నమ్మినవారిని ధర్మమే రక్షిస్తుంది. ధర్మంగా జీవించేకంటే ధర్మంతో నిధనమైనా నయమే!- పర లోకమైనా వస్తుంది.

జా బా లి

పురుషకారము లేని ఈబూజుపట్టిన వచనాలు కట్టిపెట్టి, ఈ శబ్ద వేధిని రథముమీద పదిలము చేతూ!

సు మం తు డు

(కఠినంగా) వల్లకాదు!

జా బా లి

కోపముతో) నీ రథికుని ఆజ్ఞ ఉల్లంఘిస్తావా ?

సు మం తు డు

నా రథికునికి నేను సారథిని.

జాబాలి

యువరాజాజ్ఞ నీవు ధిక్కరించడానికి సాహసిస్తావా?

సుమంతుడు

నేను మహారాజుల సేవకుణ్ణి!

జాబాలి

అయితే, దీన్ని ఏమిచేయమంటావు?

సుమంతుడు

ఆ ఎడారిదోగి నడుగు! దిగ్బంధముతో రక్షితమై పవిత్రమైన ఈ రఘుకుమారుని రథములో శివారుతాలు శబ్దిస్తున్నదాగి చోటులేదు.

[జాబాలి వచ్చినవైపునుంచి తొందరగా దశరథుడు ప్రవేశించి]

దశరథుడు

సుమంతూ, రథము సమగ్రముగా ఉన్నదా?

సుమంతుడు

చిత్తము, ఆయుష్మాన్! అధిరోహించవచ్చును.

దశరథుడు

(రథమునకు నమస్కరించి అధిరోహించి చూచుకొని)— శబ్ది వేధి ఎక్కడ పదిలపరిచినావు, జాబాలీ?...ఇంకా నీచేతిలోనే ఉన్నదే! త్వరగా ఇటుతీసుకు రా!

జాబాలి

,గి సువంతునివైపు [కేగంటి [పసారము చేస్తూ నొగలెక్కి
ీయబోతూ ఉంటాను.] అయ్యో! [వెనక్కు తగ్గుతాడు.]

దశరథుడు

రావేమి! అట్లా వెనక్కు తగ్గుతా వేమి?

జాబాలి

నన్నెవరో కఠినముగా వెనక్కు తోసిన ట్లయింది.

దశరథుడు

ఇక్కడ నిన్ను తోసేవా రెవరున్నారు? [భాంతి పడుతున్నావు.

జాబాలి

కాదు, [పభూ! నిజము. నాకక్కడ ఏదో అడ్డుపడుతున్నది.
ఐనా...[మళ్ళి [పయిత్నిస్తాడు, మళ్ళీ వెనక్కు పోతాడు]
అబ్బా! నాచేతికి వజ్రపుదెబ్బ తగిలినట్లు బొహువులు
చచ్చుకొని పోతున్నవి.

దశరథుడు

ఏమి టీసంభ్రమము, జాబాలీ! అయితే ఆలస్యము చేయక
ిది నీరథముమీాదనే పదిల పరచి తీసుకురా! జాగ్రత్త!

జాబాలి

చిత్తము.

[తెరలో పాట]

ఆశ్వికుడు

బడబా, తొందరపడకే నీసత్తం
దిత మెరుకే, బడబా!

అశ్వము

హే, హే, టకటక్
టకటక్ హే, హే!

ఆశ్వికుడు

నీ ధారితకం నీ రేచితకం
బెరుకే వర్ణితమున్

అశ్వము

హే, హే! టకటక్
టకటక్, హే, హే!

ఆశ్వికుడు

బడబా, తొందరపడకే నీసం
స్ఫుత మెరుకే, బడబా!

అశ్వము

హే, హే! టకటక్
టకటక్, హే, హే!

దశరథుడు

రూ సిద్ధమై ప్రయాణానికి తొందరపడుతున్నారే. వేట తవ్యసనము సుమంతూ! ... పూజ్యురాలైన మాతృ దేవులూ, పూజ్యపాదులైన పితృదేవులూ ఇచ్చే ఆశీర్వా కుక్కలు వింటూంటేనే ఆలస్యమైనట్లు అనిపించింది.

సుమంతుడు

క్రూరమృగాల భాటినుంచి ప్రజాబాధ తొలగించడానికి మనము పోయే ఈ వేట వ్యసన మంటూ వేమి, ఆయుష్మన్!

దశరథుడు

కాదుకాని ఈరోజున నాకీ ఆవేగము, ఈ తమకము కేవలము మృగతొత్కంత కాదు!

[ఉత్సాహముతో దశరథుడు శంఖము పూరిస్తాడు. వెంటనే తెరలో ఒక్క పెట్టున కదలుతున్న కుక్కల భౌంకారమూ..., అశ్వహేషలూ, రథనేమి స్వనమూ, వేటకాళ్ల పాలికేకలూ ఆకాశ మంటుతవి.]

★

రెండవ రంగము

[ఆశ్రమోపాంతములో సరయూనదిలో నీలాటి ఉపాదేవి, నిశాదేవి—బిందెలూ, ఉతకవలసిన వస్త్రములు తెచ్చి సంభాషిస్తారు. నిశాదేవి చేస్తున్నపని మాటలవల్ల సాగదు.]

నిశాదేవి—ఇవ్వాళ ఎంతచక్కగా సంపడిగా ఉన్నదే వనమంతా, ఉషా!

ఉషాదేవి

ప్రశాంతంగా ఉండే మన ఆశ్రమ పదాలకు ఈ నాడేమో గోలగా ఉన్నదే!

నిశాదేవి

ఎప్పుడూ రాత్రింబవళ్లూ వేదపాఠక్రమాలూ శాస్త్రప్రసంగ ధ్వనులేతప్ప ఎరగని మనబోటి వారికి ఈ కొత్తశబ్దములు ఉత్కంఠ కలిగించవుచే!

ఉషాదేవి

నా కెందుకు నాకు ఇవి విన బుద్ధే పుట్టదు.

నిశాదేవి

చక్కని అలంకారాలతో కళకళ లాడే ఆ గుర్రాలు చూడ డానికి ఎంత ముచ్చటగా ఉన్నవే!

ఉషా దేవి

ను, దానికేం! అశ్వజాతిలో ఆ విరాట్పురుషుని కళ సువ్యక్తంగా ఉంటుంది!

నిశా దేవి

యువరాజు ఎక్కివచ్చిన ఆ రథము దూరాన మెరుపువలె మెరుస్తూ ఇందాక కనిపించింది. ఆ రథ నేమిస్వనము ఏమి శ్రావ్యముగా వినిపించినది!

ఉషా దేవి

రథము త్రిలోకపూజ్య మైనది.

నిశా దేవి

యువరాజు విడిసింది మన ఆశ్రమానికి దూరమనుకున్నావా?

ఉషా దేవి

మరి ఎక్కడ?

నిశా దేవి

ఎక్కడోనా! మనకు పశ్చిమంగా దట్టమైన అడవిగా ఉండేదే, ఆ ప్రదేశ మప్పుడే చిన్న పట్టణంగా మారిపోయిందటే.

ఉషా దేవి

ఏమి, పట్టణంగానా?...ఎప్పుడు?

నిశా దేవి

ఎప్పుడేమిటి! నిన్న సాయంత్రానికి ఏమీ లేదు. ఇవ్వాళ

మధ్యాహ్నానికి అక్కడ పట్టణం వెలిసింది.

ఉ షా దే వి

ఏట్లాగో!

ని శా దే వి

రాజసేవకులు ఎవరో అర్ధరాత్రికే కరదీపికలతో వచ్చి భూమి పరీక్షచేసి పోయినారుట. రాత్రి అక్కడ వెలుతురుగా ఉంటే కార్చిచ్చేమో అనుకుంటిమే!

ఉ షా దే వి

ఓహో!

ని శా దే వి

తెల్లవారకముందే వృక్షతక్షకులు ఎందరో వచ్చి చెట్లుకొట్టి పొదలుతీసి సమప్రదేశము చేసినారు. తెల్లవారుతున్న సమయంలో సూత్రకారులు వచ్చి కొలతలు వేసి గుర్తులుపెట్టి పోయినారు. ఆ పైన ఖనకులు, యంత్రకులు స్థపతులు, వర్ధకులు, కర్మాంతికులు—వీరి పైన సమగ్రమైన ద్రష్టలు మధ్యాహ్న మయ్యేప్పటికి పటకుటీరాలతో చిన్నపట్టణం సిద్ధముచేశారట.

ఉ షా దే వి

ఇదిగోనే, యజ్ఞంలో చూడు, ఋత్విక్కులు, హోతృగణము అధ్వర్యులూ, ఉద్గాతృగణము, ఉపద్రష్టా అంతా ఎవరిపనివారు క్రమంగా చేసుకుపోతుంటారే, అట్లాగే కాబోలునే ఈ రాజసేవకులు కూడాను!

నిశా దేవి

కాదూ! ఇంకా విన్నావూ, అందులో చక్కని బొమ్మలూ, నమూచేసేందుకు వాఫులు—ఈ సరయూనదిలో నుంచి ఆ పట్టణంమధ్యగా తీసిన కాలువలూ, ఏమైనా చిత్రంగా ఉన్నదటే! యువరాజు వచ్చేటప్పటికల్లా అయోధ్యనుంచి అక్కడికి సమంగా రథచారయోగ్యమైన మార్గము సిద్ధమయింది. ఎంతో బాగున్నదటే.

ఉషా దేవి

నీ కెట్లా తెలిసింది?

నిశా దేవి

నువు చెవిటిదానివలె నీ పనే తప్ప ఇంకొకటి వినిపించుకోవాయె! పొద్దుటినుంచీ ఇవ్వాళ మన ఆశ్రమంలో పిల్లలు చూచివస్తూ ఎప్పటికప్పుడు ఒక కొత్తనింత చెప్పుతున్నారు. వాళ్ళ మాటలు వింటూ ఇవ్వాళ ఇంట్లో పని అంతా హెచ్చుతగ్గులు చేశా నమ్మా!

ఉషా దేవి

మీ ఇంట్లో పరమశాంతులుగనుక సరిపోయింది! మా ఇంట్లో నైతేనా?

నిశా దేవి

మనం తప్పక పోయిచూచి రావలెనే!

శబ్ది నేది

ఉషాదేవి

నాకు తీరిక ఎక్కడిదే!

నిశాదేవి

మళ్ళీ మన కెప్పు డింత విశేషము చూడడము లభ్యమవు తుందే! మళ్ళీ ఎన్నాళ్ళో ఉండరుట. రేపు మధ్యాహ్నమైనా వెళ్ళుదామా?

ఉషాదేవి

సరేకాని, మరి ఎందుకో ఈ అడావిడి!

నిశాదేవి

యువరాజు వేటకు వచ్చినాడుట. ఎన్నిరకాల కుక్కలచే, పక్షి వేటగాళ్ళు ఉరులు తీసుకొని చిత్ర చిత్రపు డేగలు తీసుకు వచ్చినారుట. మృగాలు వేటాడేవాళ్లు పెద్దపెద్ద వలలూ, ఉచ్చులూ, ఏంో కొత్తకొత్త ఆయుధాలూ తీసుకువచ్చా రుట. ఆయువరాజు కవచముట—రంగులతో చెట్లూ, ఆకులూ చిత్రించి ఉంచే—చెట్లమధ్య యువరాజుకూడా ఒక చెట్టల్లేనే కనపడతాడట! మనము చూచిరావలసిందేనే!

ఉషాదేవి

సరేకాని, ఎందుకోనమ్మా, ఈ రాజపుత్రులు వేటలాడుతారు ...చీమవంటిది కాలికింద పడి చస్తే కష్టంగా ఉంటుందిగదా, మనబోటి వాళ్లకు!

నిశా దేవి

దేవీ! వేట క్షత్రియ ధర్మము. క్రూరమృగాలు ఆటవిక జనాన్ని తింటుంటే రాజులు రక్షించవచ్చూ!

ఉషా దేవి

మనమిట్లా వనమధ్యంలో ఉంటాముగదా, మన నీ సింహా శార్దూలాలు ఏమిచేస్తున్నవి? మన ఆశ్రమంలో ఒక్కరినైనా తిన్నవా?

నిశా దేవి

మనము ఉపవాసవ్రతాలతో చిక్కి ఉంటాముగనుక రక్త మాంసాలు లేవని మన శరీరాలు రుచిలేక వదిలిపెట్టుతవికాని ప్రేలులకూ, సింహాలకూ మనమీద జాలి ఆ, పక్షపాతమూ! నాకేమీద, ఆ మధ్య, పులి పడబోలా!

ఉషా దేవి

అట్లా కాదే. ప్రతికరణశుద్ధిగా వాటికి అపాయము తలపెట్టని వారిని అవి ఏమీ చేయవు. ఎన్నిసార్లు, ఈ రేవులో అవతల పులి నీళ్ళు తాగుతూ ఉంటే నా దారిన నా పని చేసుకొని నీళ్ళు తీసుకు పోయినాను! నన్నేం జేసినవి! వాటికే తెలుసు! ...ఇంకా శాటీలు ఉతకడమే కాలేదేం?...త్వరగా కానీ!

నిశా దేవి

నీమాటలు మరీ చిత్రమమ్మా!

ఉషా దేవి

పోనీగాని ఒకమాటచెప్పు! ఈ పులులూ, సింహాలూ తమకు

ఆకలి వేస్తేనేగదా, తమకు సహజమైన ఆహారాన్ని చంపి తినేది!...ఊరికే వినోదానికి అవిమాత్రము జంతువుల్ని చంపుతవా!

నిశా దేవి

చంపవు, నిజమే!

ఉషా దేవి

అయితే, రాజపుత్రులకుకూడా ఆకలివేసేనా, ఈ వేటలాడ డము! వాళ్లు పొట్ట లేమైనా, ఆ పులికడుపులంటేనూ ఆ తోడేళ్లకడుపుల కంటేనూ, పెద్దవా?

నిశా దేవి

నీ వంతా తల్లకిందులుగా మాట్లాడితే ఏమి జవాబుచెప్పగ లను! కాని వేటే పనికిరాదంటావా?

ఉషా దేవి

నేనేమి ధర్మశాస్త్రవేత్తనటే! నాబుద్ధికి తోచింది అన్నాను, అమాయికపుదాన్ని! నీ కల్లే మానాన్న నాకు చదువు చెప్ప లేదు. ఈ వేటాడే రాజపుత్రులు నిజంగా, క్రూరమృగాలకంటే క్రూరస్వభావం కలవాళ్ళుగా కనపడతారు, నా అల్పబుద్ధికి!

నిశా దేవి

[వెకిలి నవ్వుతో] పులులూ, సింహాలూ, తోడేళ్ళూ, ఎలుగు లూ—వీటికంటే ఈ రాజపుత్రులు క్రూరులంటావ్రూ! ఎంత బాగున్నదే నీవు చెప్పేది? రాజపుత్రులకు వేట యజ్ఞము!

ఎధర్మ మవుతుందా?

ఉషా దేవి

నేనట్లా అన్నానా, నాకు తోచింది అనేశానుకాని!...పోనీ క్రూరసత్వాలు వదిలెయ్యి!—పాపము, చెంపకు చేరెడు కళ్ళతో బెదిరి బెదిరి చూస్తూ గంతులువేసే ఆ కృష్ణసారా లను వాళ్ళు వేటాడడమెందుకే? అవి ఎవరి నేమి జేస్తవి! అడ విలో ఎవరికీ ఏమీ అపాయము చేయకుండా పచ్చిక మేసి ఏటినీరు తాగి చెట్లనీడల విశ్రమిస్తవిగదా! వాటిని బాణాలతో వాళ్ళు కొట్టుతారని తలుచుకుంటేనే నాకడుపు తరుక్కుపో నింది. మా పెంపుడులేడికి కాస్త బాధగా ఉంటే నాకు పనే తోచదు!...సరేగాని ఎప్పటికి పూర్తిఅవుతుంది నీ పని! [నిశా దేవి వస్త్రాలుకూడా తానే ఉతుక మొదలు పెట్టుతుంది]

నిశా దేవి

ఇంత అమాయకురాల వేమమ్మా! వేట రాజులకు అవసరమనే తెలియదే నీకు! చలలక్ష్యాలు కొట్టడము సాధనచేసేది మరెట్లా? గాలుపు లేకుండా చిరకాలము వ్యాయామ మలవాటు లేకపోతే శత్రువులతో యుద్ధము చేయడ మెట్లా? దేహము ఎప్పుడూ ఇంట్లో కూర్చుంటే లావెక్కిపోతే చురుకుదనము ఉండవద్దూ! మా నాన్న నాకు చెప్పేవాడు!

ఉషా దేవి

కాబోలునమ్మా, మరి!

నిశా దేవి

రాజపుత్రులైనవారికి అంతమాత్రమైనా వినోదము లేకపోతే ఎట్లా? తపస్సు చేసుకునే మనబోటివాళ్లల్లే ఒక్క వేడుకా లేకుండా అందరూ ఉంటే ఈ లోకయాత్ర నడుస్తుందా! మరి, యువరాజు విడిసిన ప్రదేశము ఎప్పుడు చూచివద్దాము?

ఉషా దేవి

ఏమున్నదే అక్కడ చూసేందుకు! ఆ కుక్కలూ, డేగలూ ఉడుములూ, ముంగులూ, వలలూ, జిగుసులూ, కత్తులూ కఠార్లూ, డోళ్లూ, మద్దెళ్లూ, తప్పెటలూ—ఏమున్నదే చూచేందుకు! మనము ఎరగనివి ఏమున్నవమ్మా?

నిశా దేవి

నే నెన్నడూ చూడలేదే!

[పశ్చిమపు దిక్కునుండి ముమ్మారు ఘంటానాదము వినబడుతుంది.]

విను! ఆ మూడుజాముల గంట ఎంత శ్రావ్యంగ ఉన్నదో! వెంటనే శుభమైన వాద్య మేదో ఎంత చెవులపండువుగా వినుపిస్తున్నదో విను!

[పశ్చిమపు దిక్కునుండి పాట.]

త్రయీస్వరూపుడు
త్రివిక్రమాకృతి
పదత్రయం బిడె జగత్త్రయిన్!

ఉషా దేవి

అవును, ఎవరో నృత్యముకూడా త్రిపదానికి అనుకూలంగా చేస్తున్న ట్లున్నారు. ఆ పదలయ విను, అవును.

నిశా దేవి

రాజులదే లోకయాత్ర అంటే!...ఈఎర్రటి కాంతి దిక్కులంతా వ్యాపించి ఎంత కన్నుల పండువుగా ఉన్నదమ్మా, చూడు! నక్షత్రాలు కూడా కాల్చినా రల్లే ఉన్నది.

ఉషా దేవి

(పరికించి చూచి) కన్నులపండువేమిటే! ఈ రక్తకాంతి బహు భయంకరంగా ఉన్నదే! ఈ అకాలసంధ్య దుర్నిమిత్తము. ఏదో పెద్ద ఆపత్తు రానున్నది!

నిశా దేవి

నిజంగానా?

ఉషా దేవి

సందేహ మెందుకే! విను, దూరాన కఠోరంగా మృగశబ్దాలు అరణ్యభూమి అంతా ప్రతిధ్వనిస్తున్నవి! ఆ నక్కల గోల విను!

నిశా దేవి

యువరాజు వేటాడే మృగాల అరుపులు గావ్వటే అవి?

ఉషా దేవి

కావు. అది భయపడి పారిపోయే మృగాల ధ్వని కాదే! మహోత్పాతమే! చిన్నదానివి నీ కేమి తెలుసు!

నిశా దేవి

అడుగో, శాకునికుడు ఏదో పాడుకుంటూ అట్లా పోతున్నాడు, పిలిచేది?

ఉషా దేవి

ప్రత్యక్షమైనాడూ? వాడు ఎక్కడ కనబడితే అక్కడ సమీప ముతో ప్రమాద ముండవలసిందే. పాపము, వాడి కర్మ!

నిశా దేవి

(బిగ్గరగా) శాకునికా! శాకునికా! శాకునికా!...పిలిచి లాభము లేదు. యువరాజు స్కంధావారానికి వెళ్ళుతున్న ట్లున్నాడు.

ఉషా దేవి

పాపము, వా డట్లా స్తబ్ధువల్లే ఉంటూడేకాని పశుపక్ష్యాదుల భాష లన్నీ వచ్చు నతనికి!

నిశా దేవి

వాడు పాడే పాట విను!

(ఇద్దరూ ఆలకిస్తారు.)

(తెరలో శాకునికుని పాట)

అరణ్యభూముల నకాలసంధ్యా
పరాగరక్తము ప్రవహించెన్ !
ప్రళయము సింహా, ప్రళయము వ్యాఘ్రా,
ప్రళయము గజకిరి భల్లూకా !
శబ్దవేధియును సైంధవమరుభూ
శస్త్రము దాల్చె రఘూద్భవుడు !
గరుడ గృధ్ర బక కంక ఉలూకా
కాక కోక శుక కలరవ ప్రళయం !

ఉ షా దే వి

అయ్యో! అయ్యో!...

ని శా దే వి

ఏమిటే!... మన యువరాజు ఎంత శక్తిసంపన్నుడే !

ఉ షా దే వి

పాపము! మన యువరాజుకు ఇంతవంటి అసురాయుధముమీాదికి
బుద్ధి పోయిందేమే? శబ్దవేధి ఏమిటే ?

ని శా దే వి

నీ కేమైనా మతిపోయిందా, ఉషా ? శబ్దవేధి వశ్యమైతే శత్రు
వును ఎక్కడ ఉన్నా క్షణమాత్రంలో నిర్మూలించగలడు.

ఉషా దేవి

మతిపోయింది నాకా నీకా ? ఆయుధాలంటే వీలూ చాతా లేకుండా ఊరికే కనపడ్డదీ వినపడ్డదీ చంపడమేనటే! పాపము యువరాజుకు పసితనమువల్ల తెలియకపోయిందికాని, అజమహా రాజుకూ, ఇందుమతీ దేవికీ తెలిస్తే, ఇటువంటి ఆయుధము చేత బట్టనిస్తారా ? మనము కులపతికైనా చెప్పి యువరాజుకు ఈ శస్త్రము ఉపసంహరించమని కబురుచేయించవలె !...అట్లా చూస్తావేం ? బిందె బుజాన పెట్టు త్వగగా !

నిశా దేవి

ఏమిటమ్మా! ఏమిటమ్మా!

ఉషా దేవి

పాపము, యువరాజుకు ప్రమాదము వస్తే మనకందరికీ ప్రమాదము వచ్చినట్లు కాదూ ? ముమ్మాటికీ ఇది యువరాజుకు క్షేమము కాదే! త్వరగా వెళ్ళుదాముర! విన్నావా! అదుగో! విన్నావా ?

(నిశాదేవి ఏమీ అర్థంకాక త్వరగా బిందె, శాటీలు తీసుకొని ఉషాదేవిని అనుగమిస్తుంది. తెరలో శాకునికుని పాట వారు నిష్క్రమించిన తర్వాత కూడా వినవస్తుంది)

(తెరలో శాకునికుని పాట)

గవయా శల్యా ఖడ్గ లులాయా
కపి మృగ వృక శశ ప్రళయమురా !

ప్రళయము చమరా, ప్రళయము కేకీ
ప్రళయము ఖగమృగకులములకున్ !

మూడవ రంగము

(సంధ్యాకాలము అతిక్రమించుచున్న సమయము. యువరాజు స్కంధావారములో యువరాజు పటకుటీర సమీపములో రథముదగ్గరగా సుమంతుడు అప్పుడే సంధ్యాకృత్యము నిర్వర్తించి సుఖాసనముమీద కూర్చుని ఉంటాడు. సుమంతుని ఎదుటికి నాల్గురాజభటులు బలవంతాన శాకునికుణ్ణి ప్రవేశపెట్టుతారు)

సుమంతుడు

ఇతనెవరు ?

గవభటుడు

ఎవరో తెలియదు, ప్రభూ !

సుమంతుడు

ఇక్కడి కెందుకు తెచ్చినా రీపిచ్చివాణ్ణి ?

గవభటుడు

తను పిచ్చివాడుమాత్రం కాదు, ప్రభూ !

సుమంతుడు

ఎందువల్ల ?

ఏ-వ భటుడు

ఇతని చర్య అంతా అనుమానాస్పదంగా ఉన్నది. యువరా వచ్చినప్పటినుంచీ మనస్కంధావారం చుట్టూ కారాడుతు న్నాడు. పొమ్మన మంకే పోడు.

సుమంతుడు

అడవికుర్రవాడు, పాపము, చూడడానికి వచ్చినాడేమో! అంతా చూడనీయక పోయినారా ?

ఏ-వ భటుడు

ప్రభూ ! ఎంతమంది మునిబాలకులు, ఆటవిక బాలకులూ వచ్చి నిర్భయంగా అంతటా తిరిగిపోయినారు ? ఈ కుర్రవాడు వాళ్ళ వలె కాదు, ప్రభూ !

సుమంతుడు

మరి ?

ఏ-వ భటుడు

ఈ కుర్రవాడు ఎప్పుడూ యువరాజు పటకుటీరమువద్దకే ఎంత వద్దన్నా పోబోతాడు. ఇంకొకటి చూడమన్నా చూడడు.

సుమంతుడు

పలకరించలా ?

ఏ-వ భటుడు

పలకరిస్తే మాట్లాడడు, సరిగా.

సుమంతుడు

ాపము, మూగవాడేమో! వాణ్ణి బాధించకండి!

త్రి-వభటుడు

మూగవాడు పాటలు పాడతాడా, ప్రభూ!

ఏ-వ భటుడు

నాకు చూడగా ఇత నెవరో గూఢచారిగా కనపడుతున్నాడు.

త్రి-వ భటుడు

పాటలే కాదు. అతను అరిచే అరుపులు, ప్రభూ, మరీ చిత్రము.

సుమంతుడు

ంచే?

త్రి-వ భటుడు

చూడు ప్రభూ!...(శాకునికుణ్ణి పలకరిస్తూ, బిగ్గరగా) ఇదుగో! సింహము అరిచే అరుపు అరూ!

(శాకునికుడు సింహగర్జన చేస్తే స్కంధావారము దద్దరిల్లుతుంది. ఏ-వ భటుడు ఉలిక్కిపడితే శాకునికుడు బిగ్గరగా నవ్వి మళ్ళీ గర్జిస్తాడు)

త్రి-వ భటుడు

అడవిపంది ఎట్లా మీదికి వస్తుంది!

(శాకునికుడు ఏ-వ భటుని వీపు తట్టుతూ భయంకరమైన వరాహఘుర్ఘురధ్వని అనుకరిస్తాడు.)

అ-వ భటుడు

గరుడుని కూత ఏదీ !

(శాకునికుడు కృష్ణారావము చేస్తాడు.)

అ-వ భటుడు

కపోతకూజిత మేదీ !

(అశోకమైన పావురములుండి, చేసిన ధ్వని శాకునికుడు అనుకరిస్తాడు.)

అ-వ భటుడు

మగగుర్రము ఎట్లా సకిలిస్తుంది !

(మదించిన గుర్రమువలె శాకునికుడు సకిలిస్తే రథముకుకట్టిన ఆడుగుర్రాలు ఎదుకు సకిలిస్తవి)

సుమంతుడు

వీడు సమర్థుడే !

ఇ-వ భటుడు

అందువల్లనే నా కనుమానం కలిగి తమవద్దకు తెచ్చాను, ప్రభూ!

సుమంతుడు

పావము, తన విద్య చూపడానికి వచ్చాడుకాబోలు! ఏదన్నా పారితోషిక మిచ్చి పంపకపోయినారా, బీదవాడు,...ఇది అతని కిచ్చి పంపండి ! (అని సువర్ణ మొకటి ఇ-వ భటుని చేతి కిస్తాడు)

(౨-వ భటుడు ఇయ్యబోతే శాకునికుడు తీసుకోక నవ్వుతూ యువరాజు పటకుటీరముపైపు పోబోతాడు. అతనికి కఠినముగా అడ్డమువచ్చి—)

౧-వ భటుడు

చూచారా, ప్రభూ! ఎంత సేపటికీ ఆ పటకుటీరముపైపే పెళ్ళ బోతాడు.

౨-వ భటుడు

ఇంకా ఎవరే మిచ్చినా పుచ్చుకోడు, ప్రభూ! అడిగితే ఏవో పాటలు పాడుతాడు గాని జవాబు చెప్పడు!

౧-వ భటుడు

అవికూడా అర్థంలేని పాటలు, ప్రభూ!

సుమంతుడు

నీ వెవరురా?

శాకునికుడు

నేనా?

ఊర్జిత నిర్భయ గర్జాస్ఫూర్తిని
గిరివనభూములు పరిభ్రమించే
మృగరాట్!
నేనా?
పతంగబింబము పరిభవించుచు

వియన్నిరంతర విహారచణుడో
ఖగరాట్!

సుమంతుడు

నీ వేమి చేస్తావు?

శాకునికుడు

నేనా?

శాద్వలభూముల చంగున దాటి
మృగగణములకును మృత్యువునౌదును
వృకమై!

నేనా?

ప్రియరతికూజిత విభ్రమకరులా
కపోతదంపతికాలుడ నౌదును
డేగై!

అవభటుడు

ఇతడు పశువో, పక్షో తెలియడం లేదు ప్రభూ!

సుమంతుడు

(చిరునవ్వుతో) నీపే రేమిరా?

శాకునికుడు

శార్దూలము నే ప్రథమజన్మమున
కురంగబీజము ద్వితీయజన్మము

నిశాటనము నాత్మతీయగూపము
కలరవగూపుడ తురీయజనిలో!

ద-వ భ టు డు

ప్రభూ! ఎన్ని పార్లు అడిగినా ఈపాటే పాడతాడు. పేరు చెప్పడు.

ఖ-వ భ టు డు

దూరాన ఏమృగధ్వని వినబడితే ఇత నట్లా కనబడతాడు.

సు మం తు డు

(చిరునవ్వుతో) శాకునికా! నీ కెన్ని భాషలు వచ్చును?

శా కు ని కు డు

మేదిని తిరిగెడి మృగము లవెనో?
వియత్పథంబున విహగము లెనో?

సు మం తు డు

మంచిది! యువరాజు బాణపాతమునకు పడిపోయే ఆ సింహా గర్జన విన్నావా? ఆ సింహ మేమంటుంది?

(శాకునికుడు కౌ(దముగా వీడుస్తాడు)

వీమిటది?

శా కు ని కు డు

అయ్యో, ఎవ డీఅరణ్యరాజ్యము

న్యాక్రమించు నిటు లన్యాయంబుగ
అతనికి శర్మం బసాధ్య మయ్యా!

సు మం తు డు

మరి, ఆ పులి ఏడుపు ఏమిటి?

శా కు ని కు డు

దొంగవేటుగా దుష్కర్మపుడై
దురాత్ము డెవడో దూరె నరణ్యము!

సు మం తు డు

మంచిది! (భటులతో) మీరు అవతల ఉండండి!

[భటు లిద్దరూ నిష్క్రమిస్తారు.]

ఆఖడ్గ మృగ మేమంటుంది?

శా కు ని కు డు

ఎదటబడని ఈ ఎరుకువా డెవడు
ఎక్కడ నున్నా డెటు ప్రహరించెను?

సు మం తు డు

ఆ వరాహము భయంకరంగా ఘుర్ఘురధ్వని చేస్తున్నది, ఏమని?

శా కు ని కు డు

ఖరఖుర గురుఘుర్ఘుర జర్ఝరమై
శరావధురభరశరీర మలరెడి!

సుమంతుడు

మృగాల అలజడి ఏమిటి?

శాకునికుడు

అయ్యో! ఏమిది అశ్రుతపూర్వము!
ఎంత వక్రగతు లీబాణాగ్నులు!
చీమ చిటుక్కున చీల్చి వేసెడిని!

సుమంతుడు

ఆ పక్షుల కలకల మేమి?

శాకునికుడు

రఘుకులమ్మ్నులో రాక్షసు డున్నే
పాలకడలిలో హాలాహలమటు!
ఇతని శస్త్రహతి నిహాపరములు మన
కింక లభింపవు!...ఇంత యధర్మమె!
ధర్మబోధ్దలున్ దరిలేరా, ఈ
దర్పితజనునకు దయ మంత్రింపగ?

సుమంతుడు

ఈ! ఆ!...ఎవడురా అక్కడ?

గవభటుడు.

(ప్రవేశించి) చిత్తము. ఏమి సెలవు?

సు మం తు డు

జాబాలి ఎక్కడ నున్నాడో తెలుసునా?

ధ-వ భ టు డు

అయుష్మంతుడు యువరాజు తనవెంట తీసుకొనిపోయినాడు.

సు మం తు డు

మంచిది!

[ధవ భటుడు నిష్క్ర మించును]

శాకునికా! ఆ భయంకరమైన మృగపక్షిసంకుల మేమిటి!

...అయ్యో!

శా కు ని కు డు

బ్రతుకం దలచిన పక్షుల్లారా

మెదలకుండుడీ, నిశ్శబ్దం!

కలస్వనంబులు కట్టిపెట్టుడీ

అయ్యో! చస్తిని, నిశ్శబ్దం!

చప్పుడుచేసిన చావు సిద్ధమో

సకలవన్యమృగసంఘములారా,

నిలువుం డరవక నిశ్శబ్దం!

అయ్యో! చస్తిని, నిశ్శబ్దం!

[ఒక్కసారిగా ఆరణ్యములో మృగపక్షికలకల మాగిపోతుంది.]

సుమంతుడు

ంత అద్భుత మీమృగపక్షి సంఘములోని పాలనక్రమము!

(తెరలో) ఏ-వ భటుడు

ప్రభూ, ఇద్దరు మునిబాలకులు యువరాజుదర్శనార్థము వేచి యున్నారు.

సుమంతుడు

త్వరగా రమ్మను!

[ఇద్దరు బ్రహ్మచారులు ప్రవేశింతురు. నార చీరలు, ఎదిగిన పంచశిఖలు, మూంజి, మేఖల, శిరఃప్రమాణపలాశ దండము. బ్రహ్మవర్చస్సు అగ్ని శిఖవలె వెలుగుతూ కనిపిస్తారు. వారిని చూచి శాకునికుడు పక్కకు బెదురుతూ తొలుగుతాడు. మునిబాలకులు ఎవరితో మాట్లాడవలెనో తెలియక చూస్తూ ఉంటారు.]

సుమంతుడు

ఏమిపని బ్రహ్మణులా?

ఏ-వ బ్రహ్మచారి

మా కులపతులు ఇక్కడ వేట చాలించమని యువరాజుకు తెలుపమన్నారు.

సుమంతుడు

మంచిది!

అ-వ బ్ర హ్మ్మ చా రి

ఆశ్రమానికి ఇంత సమీపములో ఈ వేట ఏమిటి! అందులో ఈ వేట ఆసురంగా ఉన్నది. వెంటనే వేట చాలించమని మా కులపతులు శాసించినారు.

సు మం తు డు

చిత్తము! యువరాజుకు తెలియ జేస్తాను!

[బ్రహ్మచారులు నిష్క్రమిస్తారు]

శాకునికా, ఆ నీటిలోగజము అంత చప్పుడు చేస్తున్నది, ఏమంటున్నది!

[శాకునికుడు మాట్లాడడు. వినిపించుకోనట్లు ఉంటాడు.]

త్వరగా చెప్పు. గజభాష నీకు రాదా?

[శాకునికుడు మాట్లాడక వినుపించుకోనట్లు ఉంటాడు.]

అది గజమే కాదా ఏమి?

[దూరాన దెబ్బతిన్నవాని గొంతు తెరలో]

అయ్యో! చస్తిని ... అమ్మా, నీకు ఎవరు దాహము తీసుకుపోతారు?...అబ్బా! తండ్రీ, నీ కెవరు ఉపచారము చేస్తారు?... ఆఁ!

జా బా లి

(ఆతురతతో ప్రవేశించి) యువరా జెక్కడ?...ఎక్కడ?

సుమంతుడు

నీవు ఆయుష్మంతుని వెంటలేవా?...ఆ ఆర్తస్వరము విన్నావు కదా! నా కేదో భయము కలుగుతున్నది. ఈవేట వెంటనే చాలించమని ఇక్కడి ఆశ్రమకులపతులు శాసించినారు... ఈ రథము వదలిపో లేక ఉన్నాను. నీవు ఆయుష్మంతునివద్ద లేవా మరి?

జాబాలి

నన్ను యువరాజు దారిలో వదలి వేసి, శబ్దవేధి పట్టుకొని అరణ్యమధ్యానికి ఒంటరిగా వెళ్ళినాడు.

[తెరలో మరల ఆర్తస్వరము]

ఆఁ!...నా మృతికి నాకు చింత లేదు — కాని — ఈ మతిమాలిన పసివాడు, ఎవడోగదా!...నన్ను కొట్టిన ఈ ఒక్క దెబ్బతోనే వృద్ధులూ అంధులూ తపస్వులూ ఐనమా తల్లినీ మాతండ్రినీ కూడా — చంపి వేసినాడే!

సుమంతుడు

ఆయుష్మంతుని ఒంటరిగా అరణ్యమధ్యములోకి పోనిచ్చినావా! శబ్దవేధితో కూడానా?... అయ్యో! జాబాలీ, ఇది యువరాజు వయస్యుడు చేయదగిన పనేనా?

జాబాలి

(తల వంచుకొని) సుమంతూ, ఏమి చేసేది? యువరాజు వేగాన్ని అనుగమించ లేకపోయినాను.

సు మం తు డు

ఇంతవరకూ మృగములూ పక్షులూ చేసిన కోలాహలమూ
ఇప్పటి నిశ్శబ్దతా గమనించి నావా?

జా బా లి

ఆఁ! నాకూ ఆశ్చర్యంగా ఉన్నదదే. ఇంత మహారణ్యము
లోనూ భయంకరమైన నిశ్శబ్దత! చిత్రమే!

సు మం తు డు

ఆ శాకునికుణ్ణి అడుగు!... అదంతా ఆ శబ్దవేధిమహాత్మ్యము!
...వినుఁ, అది ఆయుష్మంతుని కంఠము కాదూ?

(తెరలో దశరథుని కంఠము)

ఎంత ప్రమాదము! అయ్యో! బ్రహ్మహత్య చేసినానా? పాపిష్ఠిని!

జా బా లి

నీరసమైన మరి ఒక కంఠము వినుఁ!

(తెరలో మునిబాలకుని కంఠము)

నేను ద్విజబాలకుణ్ణి కాను! నా తల్లిదండ్రులు ఇక్కడికి ఈత్త
రంగా ఆ కనపడే మర్రిక్రింద ఉన్నారు. వాఁ అంధులు, వృద్ధులు.
ముందు వారికి దాహమిచ్చి ఇది చెప్పు... లేకపోతే శపిస్తారు
సుమా ... ఏమిటిది, గుండువలె గుచ్చుకొన్నది. బాణము
కాదల్లే ఉన్నదే!- ఇది లాగి నన్నీ బాధలోనుంచి ముక్తుణ్ణిఁ
చేయి!... అబ్బా!

సుమంతుడు

మనము వెంటనే వెళ్ళి ఆయుష్మంతుని కలుసుకోవలె. ముందు వేట చాలించమని కులపతి శాసనము ప్రకటించవలె!...ఎవడురా అక్కడ ?

గ-వ భటుడు

(ప్రవేశించి) చిత్తము!

సుమంతుడు

వెంటనే వేట చాలించమని కులపతుల శాసనమైనదని ప్రకటన చేయించి ఆయుష్మంతునివద్దకు తీసుకుపోయే జాగిలాలను విడిపించు!

గ-వ భటుడు

చిత్తము! (నిష్క్రమిస్తాడు)

సుమంతుడు

జాబాలీ! నా కెంతో సిగ్గుగా ఉన్నది! మనము వెంటనుండి కూడా ఆయుష్మంతునికింత ప్రమాదము రానిచ్చినాము.

జాబాలి

సుమంతూ, బుద్ధిమంతుడివి. నీ కింత వృథాసంభ్రమ మెందుకు?

సు మం తు డు

జాబాలీ, మనము మానవజన్మ మెత్తినాము!... ఆశాకునికుడు పశుపక్షి భాషలలో నిష్ణాత! వన్యసత్వాలు శబ్దవేధినీ, దాని ప్రయోక్తనూ ఏమేమని నిందించినవో వింటే మనము ఆ పశు పక్షులకంటే హీనుల మైనామని తెలుస్తుంది.

జా బా లి

సుమంతూ! నీమాట లీరోజు ఉదయమునుంచీ బహుచిత్రంగా ఉన్నవి!

సు మం తు డు

శాకునికా, ఏ మనుకుని గుసగుస లాడుకుంటున్న వా మృగ పక్షులు ?

శా కు ని కు డు

కదలకు మెదలకు కలకల లాడకు

బ్రదుక దలచితే నిశ్శబ్దం !

శబ్దవేధిచే సమసిన దుర్గతి,

చావ దలచినా నిశ్శబ్దం !

ఇప్పుడు యువరాజుకు వచ్చిన ప్రమాద మేమి?

తమస్సు పుట్టుక తమస్సు లక్ష్యము,

తమస్స్వారూపము, నిశ్శబ్దం !

క్షీరాంభోనిధి శ్లేష్వళం బున్నది,

రఘుకులంబులో రాక్షసు—

(అర్ధోక్తిలో సుమంతుని ముఖము చూచి తిప్పుకొని)

నిశ్శబ్దం !

జాబాలి

సుమంతూ, వీణ్ణి శిక్షించక చూస్తా వేమీ !

సుమంతుడు

బుద్ధిమంతుడివి ! వాడు కేవలము వన్యసత్వాల పలుకులు అనువదిస్తున్నాడు !

(తెరలో ఆర్తస్వరము)

రాజపుత్రా, మా ఏకపుత్రుణ్ణి యమలోకానికి పంపిన పుణ్యాత్ముడివి—ఇక మాకు జీవితంతో పనిలేదు — మాకు కూడా

ఆ పుణ్యాహస్తాలతో చిలి పేర్చు!—నీవూ మావలె పుత్రశోకం తోనే "అయ్యో రామచంద్రా, అలో లక్ష్మణా!" అంటూ దేహము చాలిస్తే!—రాజప్రతులకు వినోదము, తపస్వులకు ప్రమాదము!

సుమంతుడు

జాబాలీ! విన్నావా శబ్దవేధి ఫలం!

(తెరలో ప్రకటన)

"ఓహో! వేటాడేవా శ్మందరూ వినండి, ఓహో! వెంటనే అంతా వేట చాలించమని కులపతుల ఆజ్ఞ అయిందని సుమంతులవారు ప్రకటించమన్నా రోహో! అందరూ వేట చాలించండి!—ఓహోయ్!"

జాబాలి

ప్రమాదం, దురదృష్టం!

సుమంతుడు

ధర్మభ్రంశము!

(తెరలో వైతాళిక గీతము)

ఆమ్ర వనవాటిక ఛేదించి యట పలాశ
వృక్షవాటిక నాటించు వెర్రివాడు
పుష్పములు కాంచుచు ఫలాశ ముగ్ధుడయ్యు
సంతపించు ఫలాగమ సమయమందు

(తెరలో కుక్కల సందడి పాట)

వేట కాడు
ప్రభువువారి పద పద్మసౌరభము
ప్రాపింతువె వడి పద్మ భైరవీ !

కుక్క

భౌ ! భౌ ! భౌ ! భౌ !

(సుమంతుడు రథమునకు నమస్కరించి జాబాలితో ఉపక్రమిస్తాడు. రథమూ, పటకుటీరములూ కనపడవు. వనమంతా యథాప్రకారము మృగపక్షిరవములతో మనోహారంగా ఉండి. వెనక్కు తిరిగి దూరాన ఉన్న శాకునికునితో)

సుమంతుడు

శాకునికా, ఏమిటది !

శాకునికుడు

కొండల గుట్టల గుహాంతరములను
కునుకులిడెడి ఘనమృగముల్,
తమన్ను విరిసెను మేల్కొ-నుడీ !
చెట్టుల పుట్టల చెదరి నీడములు
చేరలే కొదుగు శకునములారా,
ఎరకలు విదిర్చి ఎగురండీ !

(దశరథుడు ప్రవేశము. వెంటనే శాకునికుడు తొలిగి నిష్క్-)

జాబాలి

రాజపుత్రా ! నీచేతిలో శబ్దవేధి ఏదీ ?

దశరథుడు

ఆ అంధతపస్వుల చితాగ్నిలో నిక్షేపించినాను !

సుమంతుడు

జయము ! రాజాపుత్రా, జయము!

(ప్రవేశము ఉషాదేవి, నిశాదేవి)

ఉషాదేవి

ఆయుష్మన్ ! వెంటనే వేట చాలించి కులపతుల ఆజ్ఞ పాలించి


నందుకు సంతోషించి మా కులపతులు తమ ఆశీస్సులు పంపి
రు.

(ఉషాదేవి, నిశాదేవి ప్రస్థుతులు చల్లి మంగళహారతి ఇస్తారు)

పండితుల కైనాను భ్రమ తప్పదే, తల్లి !
భ్రమలు తొలిగింపవే, భ్రమరాంబికా !
మాయాస్వరూపిణీ మాయమ్మ మంగళం
మంగళం ప్రభువులకు మంగళం ప్రజకు !

(తెర)

★



నోరి నరసింహశాస్త్రి

జననము : 6–2–1960

తల్లి : మహాలక్ష్మి

తండ్రి : హనుమచ్ఛాస్త్రి

దీక్షాగురువులు : జగద్గురు శ్రీ
కల్యాణానంద భారతీ
స్వామిపాదులు.

1919 : బి. ఏ.,

1925 : బి. యల్.

1947 : కవిసమ్రాడ్బిరుదము

సంస్కృ తాంధ్ర కర్ణాటక
భాషలు అభ్యసించెను.

ప్రచురణములు

1921 : గీతమాలిక (19 ఏండ్లలోపున ప్రాసిన కావ్యముల సంపుటి)
1924 : సోమనాథ విజయము .... (వచన నాటిక)
1933 : భాగవతావతరణము .... (పద్య నాటిక)
1949 : నారాయణ భట్టు ... (నన్నయనాటి నవల)
తెలుగు భాషా సమితి బహుమాన మందినది
1950 : శ్రీ దేవీ భాగవతము .... (1, 2, 3 స్కంధములు
1950 : తేనె తెట్టె .... (నాలుగు నాటికల సంపుటి)
1951 : రుద్రమ దేవి .... (తిక్కననాటి నవల)
ఢిల్లీ సాహిత్య అకాదమీవారు భారతీయ భాషలలోనికి అనువదించుచున్నారు.
1954 : కర్నూర ద్వీప యాత్ర .... (పిల్లల నవల)
1955 : వాఘిరా .... (అజంతా నవల)
1958 : మల్లా రెడ్డి .... (ఎర్రయనాటి నవల)
1960 : సర్ప సత్రము .... (నాటిక)
1960 : ఖేమా భిక్షుని .... (బుద్ధునినాటి నాటిక)
1960 : శబ్ద వేధి .... (నాటిక)
రాబోవునది :- కవి ద్వయము .... (శ్రీనాథ పోతనల నవల)

నోరివారు : రేపల్లె

(గుంటూరు జిల్లా)

Check List

Book Number	MBOIQ132	Date	23/12/21
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	CI, 56, 57		
Missing Pages	NO		
Prepared By	chakshmi	Cutting By	Lakshmi
Scanned By	Manisha	Pages	61